# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

గురువారం, సెప్టెంబర్ 14, 2023 పేజీలు :




చోరీసొత్తు, గంజాయితో పట్టుబడిన ఘజియాబాద్

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

**-కేజీల్లో బంగారు, వజ్రాల అభరణాలు, డబ్బులు స్వాధీనం**







వరంగల్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ : అపార్ట్‌మెంట్ లలో తాళం వేసి వున్న ఇండ్లను లక్ష్యంగా చేసుకోని చోరీలకు పాల్పడటమే కాకుండా గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల గల ఘజియాబాద్ అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను సిసిఎస్, మట్టెవాడ, సుబేదారి, హనుమకొండ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. వీరి నుండి రెండు కోట్లు విలువగల సూమారు 2 కిలోల 380 గ్రాముల బంగారు, వజ్రాల అభరణాలు, ఐదు లక్షల 20 వేల రూపాయల విలువ గల 14 గంజాయితో ప్యాక్ లతోపాటు ఒక పిస్టల్, ఐదు రౌండ్లు, కారు, నాలుగు సెల్ఫోన్లు, రెండు వాకీటాకీలు, నాలుగు నకిలీ అధార్ కార్డులు, ఐదువేల రూపాయల నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1) అక్బర్ ఖురేషి, తండ్రిపేరు హక్కిమ్, వయస్సు 34, ఘజియాబాద్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, 2) కపిల్ జాటోవు, తండ్రిపేరు భరత్ వీర్, వయస్సు 30, మీరట్ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, 3) మహమ్మద్ షరీఫ్, తండ్రి పేరు షబ్బీర్, వయస్సు 56, ఘజియాబాద్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, 4) ఎండి జాద్ ఖాన్, తండ్రి పేరు మహమ్మద్ షరీఫ్ వయస్సు 25, ఘజియాబాద్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ వివరాలను వెల్లడిస్తూ ఈ నెల ఐదవ తేదీన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మట్టెవాడ, హనుమకొండ, సుబేదారి పోలీస్ స్టేషన్ల పరిధిలో అపార్ట్‌మెంట్లల్లో తాళం వేసిన వున్న ఎనిమిది ఇండ్లను లక్ష్యంగా చేసుకొని పెద్ద మొత్తంలో -మిగతా 6లో

బిఆర్ఎస్ కార్యకర్తగా కేసిఆర్ తొత్తుగా

## వ్యవహరిస్తున్న కేయు వైస్ చాన్స్‌లర్

- యూనివర్సిటీలో విద్యార్థులు చేస్తున్న దీక్ష శిబిరంలో రేవంత్ రెడ్డి
- తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల రిలే దీక్షకు సంఘీభం తెలిపిన రేవంత్ రెడ్డి
- ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్.సి. వర్గీకరణ బిల్లుకు చట్ట భద్రత కల్పించాలంటూ చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి....
- విష్ణుప్రియ గార్డెన్స్ లో వంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం...





హనుమకొండ, సెప్టెంబర్ 13, మనం ప్రతినిధి : కాకతియ యూనివర్సిటీలో పిహెచ్‌డి అడ్మిషన్ల ప్రక్రియపై నిరసన తెలియ చేసిన యూనివర్సిటీ విద్యార్థులపై జరిగిన అమానుష దాడికి నిరసనగా కేయు జేఏసి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా దీక్షలు చేపడుతున్నారు. టిపిసిసి అధ్యక్షులు ఎ రేవంత్ రెడ్డి యూనివర్సిటీలో -మిగతా 7లో

## మేయర్ అధ్యక్షతన బల్దియా కౌన్సిల్ సమావేశం

- అన్ని (9) ఎజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం
- వరంగల్ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా గత 9 సంవత్సరాలలో పలు పథకాల క్రింద రూ 4500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం
- కేసీఆర్,కేటీఆర్ సూచన మేరకు మహా నగరం ముంపు నివారణ చర్యల్లో హైదరాబాద్ ఎన్‌డిపి తరహా జిడబ్ల్యూఎంసీలో నాలల అభివృద్ధి



వరంగల్, సెప్టెంబర్ 13, మనం బ్యూరో : బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిల్ ముందుంచిన 10 ఎజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ముందుగా బల్దియా మాజీ కార్పొరేటర్ మెడకట్ల సారంగపాణి అకాల మరణం, బల్దియా మలేరియా కార్మికుడు ఎర్ర రాజు, పారిశుద్ధ్య కార్మికుడు మైదం జనార్ధన్ మరణాల పట్ల కౌన్సిల్లో రెండు నిమిషాల పాటు మౌనం పాటిస్తూ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభను ఉద్దేశించి మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ గ్రేటర్ పాలక సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా, డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్, కార్పోరేటర్లు, అధికారులందరికీ-మిగతా 2లో





# మేయర్ అధ్యక్షతన బల్దియా కౌన్సిల్ సమావేశం



**మొదటి పేజీ తరువాయి....** హృదయ పూర్వక నమస్కారాలతో ముందస్తు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు రాష్ట్ర బడ్జెట్ నుంచి వరంగల్ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నారు గత 9 ఏళ్లుగా పట్టణ ప్రగతి, సిఎంఎ, స్మార్ట్ సిటి తదితర పథకాల క్రింద 4500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయి. వరంగల్ చరిత్ర లో ఎన్నడు ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరలేదు వరంగల్ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే పనులు కొనసాగుతున్నాయి వీటిని మరింత వేగవంతం చేసి దేశంలోనే అత్యుత్తమైన ఆదర్శవంతమైన నగరంగా గ్రేటర్ వరంగల్ ను నిలబెడదాం.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీఎంసీ లు, సిఓ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ పే స్కేలు ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి, రాష్ట్ర పురపాలక శాఖ మత్యులు కేటీఆర్ కి ధన్యవాదాలు తెలుపుతూ బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో మెప్మా సిబ్బందితో కలసి వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేయడం జరిగింది. దీని ద్వారా కార్పొరేషన్ లోని 25 మంది సిబ్బంది ఉద్యోగ క్రమబద్ధీకరణ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ కి ధన్యవాదాలు తెలియజేశారు. జిఓ నెంబర్ 65 ప్రకారం లక్ష్మీపురం నక్కలగుట్ట ఐబి గెస్ట్ హౌస్ వద్ద నిర్మిస్తున్న సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ లకు, వైకుంఠధామలకు మంజూరు చేసిన నిధులకు అదనంగా అవసరమైన అధిక నిధులు మంజూరు చేసుకొనుటకు ఉత్తర్వులు జారి చేసిన మంత్రి కేటిఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వరంగల్ నగరాన్ని ముంపు నుంచి కాపాడేందుకు ముఖ్యమంత్రి కె చంద్ర శేఖర్ రావు, పురపాలక మంత్రి కేటి రామారావు సూచన మేరకు హైదరాబాద్ (జిహెచ్ఎంసీ) లో అమలు అవుతున్న ఎస్ఎన్డిపి ప్రాజెక్టును జిడబ్ల్యూఎంసీ లో అమలు దిశగా శరవేగంగా చర్యలు తీసుకుంటున్నారు, ఇందుకోసం హైద్రాబాద్ కు చెందిన ప్రైవేటు కన్సల్టెన్సీ ని కేటి రామారావు నియమించారు ఇప్పటికే ప్రాథమిక ప్లాన్ సిద్ధం అయ్యింది, వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో సుమారు 30 కిలో మీటర్ల ఫరిధిలో ఎస్ఎన్డిపి ప్రాజెక్టు క్రింద వ్యూహాత్మక నాలాల అభివృద్ధి పనులు త్వరలో మొదలవుతాయని తెలియ చేస్తున్నాను. ఎస్ఎన్డిపి ప్రాజెక్టుతో గత 30 ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న పాతకాలం నాటి నాలాల ఆధునీకరణ జరుగుతుందని తెలియజేస్తున్నాను, ఈ ప్రాజెక్టును వరంగల్ నగరంలో అమలు చేసేందుకు ఎన్ని నిధులైనా ఇస్తామని పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ ప్రకటించడం సంతోషదాయకం, వరంగల్ నగర ప్రజల పక్షాన సీం కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ కు ఈ కౌన్సిల్ ద్వారా ధన్యవాదాలు చెప్పారు.

గత నెలలో వరదల భీభత్సంతో వరంగల్ హన్మకొండ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, పైపులైన్లు దెబ్బతిన్నాయని అత్యవసరంగా చేపట్టాల్సిన పనుల కోసం పురపాలక మంత్రి కేటిఆర్ టియుఎఫ్ఐడిసి ద్వారా 250 కోట్లు రూపాయలు కేటాయించడం జరిగింది టెండర్ల ప్రక్రియ పురోగతిలో ఉన్నాయి త్వరలో పనులు మొదలు కానున్నాయి. వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో అత్యవసర పనుల కోసం నిధులు కేటాయించినందుకు గాను పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ కి కౌన్సిల్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల భారీ వర్షాలకు నగరంలో సుమారు 140 కాలనీలలోకి వరద నీరు రావడం వల్ల నాలుగు రోజులపాటు నగరవాసులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో కమీషనర్, కార్పొరేటర్ల సహకారంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు, విపత్తుల స్పందన బృందం, రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో తన ప్రాణాలను సయితం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా సుమారు వెయ్యి మంది వృద్ధులు, మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలను బల్దియా ద్వారా ఏర్పాటు చేసిన 40 పునరావాస కేంద్రాలకు 2,457 కుటుంబాలను, అనగా 7,372 మందిని సురక్షితంగా తరలించి వారికి 6 రోజుల పాటు వసతి, భోజన సదుపాయాలను కల్పించి, 3 వేల రగ్గులను కూడా అందించడం జరిగిందని చెప్పారు. కాలనీలను పరిశుభ్రం చేయడంతో పాటు ఇతర ముంపు ప్రాంతాల ప్రజలకు కూడా ఆహార వసతి కల్పించడం జరిగింది వీరికి మన కౌన్సిల్ పక్షాన అభినందనలు తెలిపారు.

వర్షాకాలంలో వరద బాధిత ప్రజలకు సత్వర సేవలు అందించుటకు గాను బల్దియా ప్రధాన కార్యాలయంలో మాన్సున్ కంట్రోల్ రూమ్ 1800 425 1980 టోల్ ఫ్రీ నెంబర్ 9701999645 మొబైల్ నంబర్ ఏర్పాటు చేసి ఫిర్యాదులు అందిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టామని అన్నారు.

నగరంలోని 66 డివిజన్లలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ప్రతీ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్లు చొరవ చూపి పనులు మరింత వేగవంతం అయ్యేలా పర్యవేక్షించాలనీ కోరారు. ఈ రెండు నెలల్లోనే సుమారు 250 కోట్ల పై చిలుకు పనులకు శంఖుస్థాపనలు చేయడం జరిగింది, కొన్ని డివిజన్లలో పనులు కూడా ముమ్మరంగా సాగుతున్నాయని, వీటిని తొందరగా పూర్తి చేయల్సిన భాధ్యత ఇంజనీరింగ్ అధికారులపై ఉంది. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సత్వరమే పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. గత జులై 17 వ తేదీన రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ వరంగల్ నగరంలో విస్తృతంగా పర్యటించి సుమారు 885 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు ఈ పనులు వివిధ పురోగ దశలలో ఉన్నాయని తెలిపారు. గ్రేటర్ వరంగల్ నగర ప్రజలకు ప్రతిరోజు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నాం ఇప్పటికే 80 శాతానికి పైగా తాగు నీటి అందిస్తున్నాం మిగిలిన 20 శాతం కాలనీలకు పైప్ లైన్ల నిర్మాణం పూర్తి కాగానే రోజు తాగునీరు అందిస్తాం. అలాగే 24/7 తాగు నీటి సరఫరా కోసం బృహత్తరమైన ప్రణాళికలు ౦చించి వేగవంతంగా చర్యలు తీసుకొంటున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా జూన్ నెల 2 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు దశాబ్ది ఉత్సవాలను మంత్రి, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్ల భాగస్వామ్యంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో రోజువారి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా గత జూన్ నెలలో వరంగల్ కొత్తవాడ జంక్షన్ వద్ద తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుడు మహోనీయ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను చిరకాలం గుర్తుంచుకునే విధంగా జిడబ్ల్యూఎంసీ ఆవరణలో దశాబ్ది ఉత్సవాల పైలాన్ ను ఆవిష్కరించుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ ఆదేశానుసారం పట్టణ ప్రగతి దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. పారిశుద్ధ్య కార్మికుల సేవలకు గుర్తుగా ఎంజీఎం కూడలిలో సఫాయి అన్నకు సలాం అనే చిహ్నాలు ఏర్పాటు చేసుకొని జిల్లా మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకరరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభించుకున్నాం, అదేవిధంగా పారిశుధ్య కార్మికులకు ముఖ్యంగా మహిళలకు రెండు రోజులపాటు బల్దియా ఇండోర్ స్టేడియంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేసి మందులను కూడా అందించడం జరిగిందని అన్నారు.

పట్టణ ప్రగతి దినోత్సవంలో భాగంగా గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ లో మెరుగైన ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ, నగర సుందరీకరణకు గాను రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్, రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా హైద్రాబాద్ లో "ఇన్‌స్పిరేషన్ అవార్డు" స్వీకరించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ చేతులమీదుగా హైదరాబాదులో "హరిత అవార్డు" స్వీకరించడం జరిగింది. దీన్ని సాధించుటకు కృషి చేసిన కమిషనర్, గౌరవ కార్పొరేటర్లు, అధికారులు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు పిలుపు మేరకు భారత వజ్రోత్సవ వేడుకల ముగింపు, తొమ్మిదో విడత హరిత హారం కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటడం లక్ష్యంలో భాగంగా ప్రజాప్రతినిధుల, కార్పొరేటర్ల సహకారంతో గత నెల 26న బల్దియా పరిధి వరంగల్ జిల్లా పరిధి 40 వ డివిజన్ మంకీ ఫుడ్ కోర్టులో, పలు డివిజన్లలో దాదాపు 50 వేల మొక్కలను నాటడం జరిగిందని అన్నారు. బంగ్లాదేశ్ కు చెందిన వాటర్ ఏయిడ్ సంస్థ ఆహ్వానం మేరకు గత జూలై 20 న ఢాకా నగరంలో సౌత్ ఏసియా ప్రతినిధుల సదస్సులో పాల్గొని గ్రేటర్ వరంగల్ నగరంలో అవలంబిస్తున్న ఉత్తమ శానిటేషన్ విధానాలైన ఎఫ్ఎస్‌టిపి, ఎస్‌టిపి ల నిర్వహణ, బయోమైనింగ్, మల వ్యర్థాల నిర్వహణ, పబ్లిక్ టాయ్ లెట్స్ నిర్వహణలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ వంటి అంశాలను సదస్సులో వివరించడం జరిగిందని తెలిపారు.

ఇటీవల ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఇంగ్లాండ్ డిప్యూటీ కాన్సులేట్ జనరల్ గ్యారెత్ విన్ ఓవెన్ వరంగల్ మహా నగరానికి పర్యటించగా, వారికి బల్దియా ద్వారా అవలంబిస్తున్న అత్యుత్తమ పారిశుధ్య విదానాలను, అభివృద్ధిని మేయర్ గా తాను, కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించగా, అభివృద్ధి కార్యక్రమాలు బాగున్నాయని అధికారులను ప్రశంసించారు. భవిష్యత్తులో తమ దేశం సహాయ సహకారాలు అందిస్తామని ఇంగ్లాండ్ డిప్యూటీ కాన్సులేట్ జనరల్ అన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇటీవల మాల్దీవ్స్, బంగ్లాదేశ్, నేపాల్ దేశాల మేయర్లు అధికారుల బృందం గ్రేటర్ వరంగల్ లో పర్యటించి అమలవుతున్న అత్యాధునిక పారిశుధ్య విధానాలను పరిశీలించి బాగున్నాయని ప్రశంసించి తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నగరాలలో అమలు చేస్తామని వారు తెలపడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. వరంగల్ మహానగరం ఇతర దేశాలకు స్ఫూర్తిగా నిలవడం హర్షణీయం, ఇందుకోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న కమిషనర్ కి అధికార యంత్రాంగానికి కార్పొరేటర్లకు ధన్యవాదాలు చెప్పారు, రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు పట్టణాల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో అత్యధిక నిధులు వరంగల్ మహా నగరానికి ప్రతి నెల క్రమం తప్ప కూడా విడుదల చేస్తున్నారన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో 204 కోట్ల రూపాయల వ్యయంతో 538 అభివృద్ధి పనులు చేపట్టగా 132 కోట్ల రూపాయల నిధులను వెచ్చించి ప్రజా మరుగుదొడ్లు, సీసీ రోడ్లు, కల్వర్టులు, మురుగు కాలువలు, వైకుంఠధామాలు, పారిశుధ్య వాహనాలు, వీధి దీపాలు సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్లు, డంపింగ్ యార్డు, పట్టణ ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పార్కుల నిర్మాణం, ఓపెన్ జిమ్ లు వంటి 375 అభివృద్ధి పనులు పూర్తయినాయి. మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయి అని తెలిపారు. సీఎం హామీ పథకం కింద 588 కోట్లతో 1408 అభివృద్ధి పనులు మంజూరు కాగా 253 కోట్ల రూపాయల వ్యయంతో 620 పనులు పూర్తి చేశారాని తెలిపారు. మున్సిపల్ జనరల్ ఫండ్ కింద 798 కోట్ల రూపాయలతో 8083 పనులు మంజూరు కాగా ఇందులో 567 కోట్ల రూపాయల వ్యయంతో 6936 పనులు పూర్తయినాయి. మిగిలిన పనులు వివిధ పురోగ దశలలో ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద రూ 3662 కోట్లతో రూ.225 పనులు మంజూరు కాగా ఇందులో రూ. 2418 కోట్లతో 164 పనులు పూర్తయి మిగిలిన పనులు వివిధ పురోగ దశల్లో ఉన్నాయన్నారు. నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చేందుకు, స్వచ్ఛ సర్వేక్షన్-2023 లో మెరుగైన ర్యాంకు సాధన కోసం ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. నగరంలో కుక్కలు, కోతుల బెడద దృష్ట్యా వాటి నివారణకు ప్రణాళిక బద్ధంగా దశల వారిగా చర్యలు చేపట్టడం జరుగుతుంది. జంతు జనన నియంత్రణ చట్టాన్ని అనుసరిస్తూ వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో 9512 వీధి కుక్కల జనన నియంత్రణ ఆపరేషన్లు, యాంటి రేబిస్ వాక్సిన్ నిర్వహించామనీ అన్నారు.

నగరంలో కుక్కల బెడద తీవ్రంగా ఉన్న నేపథ్యంలో కుక్కలకు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తూ వాటి సంతానాన్ని నియంత్రించడం కోసం హసన్‌పర్తిలో గల అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబిసి) కేంద్రంలో ప్రతిరోజు కుక్కలకు ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతున్నది నగర అవసరాల దృష్ట్యా అక్కడే మరో అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబిసి) ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం. కోతుల బెడద నివారణకై ఇప్పటికే 4722 కోతులను పట్టి వాటిని ఏటూరునాగారం అడవులకు తరలించడం జరిగిందని తెలిపారు. నగరంలో దోమల, అంటూ వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిదులు, కార్పొరేటర్ల సహకారంతో నగర పాలక సంస్థ ఉన్నతాధికారులు, అర్బన్ మలేరియా వర్కర్లతో అవగాహన, నివారణ చర్యలు చేపట్టడం జరుగుతున్నదని మేయర్ చెప్పారు. మహా నగర వ్యాప్తంగా 24 ప్రదేశాలలో ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా భక్తుల సౌకర్యార్థం బల్దియా నేతృత్వంలో క్రేన్ల ఏర్పాటు, లైటింగ్, మంచినీటి, పారిశుధ్యం, బారికేడింగ్, తదితర ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు తమ తమ డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇంకను అవసరమైన పనుల గురించి మేయర్ దృష్టి కి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియాలోని వివిధ విభాగాల ఉన్నత అధికారులు, ఎన్‌పిడిసిఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ఉప్పలయ్య కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని తిమ్మంపేట గ్రామంలో ఎల్లంపల్లి ఉప్పలయ్య గత 8 రోజుల క్రితం మరణించినందున ఎల్లంపల్లి ఉప్పలయ్య కుటుంబ సభ్యులను జడ్పీటీసీ ఇల్లందుల బేబీ, మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ పరామర్శించి వారికి 50 కేజీల బియ్యాన్ని అందజేసి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి చేయూతనందించి వారిలో మనము ఒక భాగస్వాములుగా నిలిస్తే మనోధైర్యాన్ని ఇచ్చిన వారం అవుతామని ఆయన అన్నారు. తిమ్మంపేట గ్రామములో జడ్పీటీసీగా ఎంపికైన నాటు నుండి అనేక కార్యక్రమాలను చేపట్టామని అవి మా వంతు చిన్న సహాయము మాత్రమేనని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ అబ్బురబోయిన నాగరాజ్, గ్రామ శాఖ అధ్యక్షులు నూకల మల్లేష్ యాదవ్, మాజీ పాక్స్ డైరెక్టర్ కుంబోజి శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ నాయకుడు, వార్డ్ మెంబర్ జోగు స్వామి, పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళ పల్లీ శ్రీనివాస్, మళ్ళం లింగ మూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శంకరం తండ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలం శంకరం తండాలోని అంగన్వాడి కేంద్రంలో చిరుధాన్యాల ప్రదర్శనతో పాటు, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు ప్రీ, స్కూల్ పిల్లలకి క్షరాభ్యాసం చేయడం జరిగింది, పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ అత్యధిక పోషకాలు, ప్రోటీన్లు ఖనిజ లవణాలు కలిగి ఉన్న చిరుధాన్యాలను తీసుకోవాలన్నారు. పోషకాహారం ఆరోగ్య తనిఖీలు తప్పనిసరిగా పాటించాలని చెప్పడం జరిగింది. ప్రతి ఇంట్లో తమ పెరటి తోటలో ఆకుకూరలు ముఖ్యంగా మొనగాకు, కరివేపాకు మొక్కలను పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వినోద, సుగుణ, సుజాత, విజయ, రమ, కృష్ణవేణి, రజిత, పూల, సంబలక్ష్మి, ఆశలు, తల్లులు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

## కురుమ సంఘం సామాజిక భవనానికి రూ. 10 లక్షలు మంజూరు



**దేవరుప్పుల, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం సింగరాజు పల్లిలో నిర్మించ తలపెట్టిన కురుమ సామాజిక భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్న ట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. హైదరాబాద్ లో మంత్రి క్యాంపు కార్యాలయంలో వారు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా వారు యాదవ సంఘానికి గొర్రెల యూనిట్ల రెండో విడత పంపిణీ, కమ్యూనిటీ హాలు నిర్మాణానికి అభ్యర్థన అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ వెంటనే వారికి పది లక్షలు మంజూరు చేయడమే కాక త్వరలోనే గొర్రెల యూనిట్లను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగరాజు పల్లి కురుమ సంఘం నాయకులు, కురుమలు పాల్గొన్నారు.

# బిజెపి ర్యాలీ విజయవంతం చేయాలి

**-ఖాసిం రజ్వీ అనుచరులకు భయపడుతున్న కేసీఆర్.**

**-హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ**




**పరకాల, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** ఈనెల 15న బిజెపి రాష్ట్ర నాయకత్వంలో జరుగు బిజెపి బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ కోరారు. బుధవారం రోజు పరకాల పట్టణంలోని బిజెపి కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, రతన్ ల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, వరంగల్ పార్లమెంటరీ ప్రబారి మురళీధర్ గౌడ్, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, గుజ్జ సత్యనారాయణ రావు, కాచం గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రావు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఆ ర్యాలీని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాక మునుపు సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని పాఠ్యపుస్తలలో పాఠ్యాంశాలుగా చేయాలని అప్పుడున్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రావడంతోనే ఖాసిం రజ్వీ అనుచరులైన ఎంఐఎం పార్టీలకు భయపడి కెసిఆర్ తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించడం లేదని ఎద్దేవా చేశారు. 15వ తేదీన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకత్వం హైదరాబాద్ నుండి బయలుదేరి పరకాలకు చేరుకొని అమరవీరుల స్థూపానికి నివాళు లర్పిస్తారని తెలిపారు. ఈ సమావేశాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, పూర్ణాచారి, భద్రయ్య, శ్రీరామ్ రెడ్డి, రాజభద్రయ్య, సిరంగి సతీష్, మండల అధ్యక్షులు మార్త బిక్షపతి, గోగుల రాజిరెడ్డి, పుట్టా రవీందర్, బిల్లా రమేష్, జంగిలి నాగరాజు, కుమారస్వామి, జాన్ విక్రమ్, గోదాసి అశ్విన్, ఎర్రం రామన్న, రాజుల నిరంజన్, కుక్కల విజయ్, ప్రవీణ్ కుమార్, మెంతుల సురేష్, వరప్రసాద్, ఎరుకల దివాకర్, రేవంత్ సిద్ధు, సుధీర్, సాయికుమార్, పాలకుర్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మచ్చాపూర్ లో పర్యటించిన మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి





**-పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులు ప్రారంభం, శంఖుస్థాపన**

**గీసుగొండ, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** గీసుగొండ మండలం మచ్చాపూర్ గ్రామంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటించారు. పర్యటనలో భాగంగా రూ 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, రూ 40 లక్షలతో గ్రామంలో నూతనంగా వేసిన సీసీ రోడ్లు, రూ 18 కోట్ల 80 లక్షలతో మచ్చాపురం నుండి లక్ష్మీపురం వరకు నూతనంగా వేసిన బిటి రోడ్డును ప్రారంభించారు. అనంతరం గ్రామంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 1192 మంది రైతులకు గాను 1 కోటి 13 లక్షల 50 వేల రూపాయల విలువైన నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సొసైటీ, మార్కెట్, రైతుభందు చైర్మన్లు, కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కలిసిన పరకాల వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం





**పరకాల, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గంలో తమకు అవకాశం కలిపించినందుకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ నూతన పాలకవర్గం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎమ్మెల్యే సహకారంతో మార్కెట్ ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. నూతన పాలకవర్గం సమన్వయంతో ముందుకు సాగాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో చైర్ పర్సన్ నిప్పాని హైమావతి సత్యనారాయణ, వైస్ చైర్మన్ మారపెల్లి నందం, కమిటీ సభ్యులుగా నల్ల రాజిరెడ్డి, దేవునూరి సతీష్ కుమార్, ఐలు రమేష్, కూనాటి శ్రీధర్ రెడ్డి, తిప్పారపు వీరేశం, గుండెబోయిన రాజు, పోచంపల్లి రఘుపతి, అడప రాజు, తిప్పర్తి ప్రశాంత్, ఈర్ల పాప ఉన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**నర్మెట్ట, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** పౌష్టికారంతోపాటు యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత దేవి తెలిపారు పోషణ మాసం పౌష్టికాహార వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని బొమ్మకూరు అంగన్వాడి కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పౌష్టికారంతోపాటు అందుబాటులో ఉన్న అన్ని రకాల కూరగాయలను పండ్లను సమృద్ధిగా తీసుకోవాలని యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అన్నారు పెరటి తోటలు పెంచుకోవాలని పండించిన కూరగాయలు ఆరోగ్యానికి మంచివని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హిమబిందు, ఉమా, నాగమణి, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో నవరాత్రులు నిర్వహించుకోవాలి



**నర్మెట్ట, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** గణేష్ నవరాత్రోత్సవాలను శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా అధికారుల సూచనలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సిఐ పాడి నాగబాబు, తహసిల్దార్ మున్ననూరు వెంకన్న తెలిపారు స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం ఏర్పాటు చేసిన సర్కిల్ పరిధిలోని నర్మెట్ట, బచ్చన్నపేట, తరిగొప్పుల మండలాల ప్లీజ్ కమిటీ అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. మండప నిర్వహకులు పోలీస్, తహసిల్దార్, విద్యుత్ శాఖ అధికారుల అనుమతులను తీసుకోవాలని వారి సలహా సూచనలను పాటిస్తూ మండపాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సమయపాలన పాటించాలని డీజే లు వినియోగించరాదని నవరాత్రులలో నిమజ్జన సమయంలో అవాంఛిత సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండి ఖాజా మొహినుద్దీన్, ఎస్సై లు అనిల్ కుమార్, సతీష్, నరేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, మండపాల నిర్వాహకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి, ఎమ్మెల్యే



**గీసుగొండ, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** గీసుగొండ మండలం హర్జ్యా తండాలో రూ 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం, రూ 2 కోట్ల 40 లక్షలతో హర్జ్యా తండ నుండి మంగలితండ వరకు వయా రేఖ్యా తండ మీదుగా నూతన బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి సత్యవతి రాథోడ్, స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీల సేవలు అద్భుతం





**-రుణాలను సులభతరం చేసి రైతులకు అండగా నిలువాలి..**
**-పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్..**
**-సహకార సంఘాలను బలోపేతం చేయాలి..**
**-సహకార బ్యాంకు సంఘాల సమాఖ్య (నాఫ్క్యాబ్) చైర్మన్ కొండూరి రవీందర్‌రావు..**
**-లావణి పట్టాలకు కూడా రుణాలు ఇవ్వాలి..**
**-భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేశ్..**

**మల్హర్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో సహకార సంఘాల సేవలు అద్భుతమని బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేశ్ కొనియాడారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలకేంద్రం తాడిచెర్ల కేడీసీసీ బ్యాంకు నూతన భవనాన్ని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, జాతీయ సహకార బ్యాంకు సంఘాల సమాఖ్య (నాఫ్క్యాబ్) చైర్మన్ కొండూరి రవీందర్ రావు, భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేశ్ తో కలిసి ప్రారంభించారు. ముందుగా, తాడిచెర్ల సహకార సంఘం కార్యాలయంలో సీఎస్సీ సేవలను వారు ప్రారంభించారు. అనంతరం తాడిచెర్ల కేడీసీసీ బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. ఉమ్మడి పాలనలో నిర్వీర్యమైన సొసైటీలను స్వరాష్ట్రంలో లాభాల బాట పట్టించిన ఘనత కేసీఆర్ సర్కారుకే దక్కిందని కొనియాడారు. కేడీసీసీల పురోగతికి కొండూరి రవీందర్‌రావు విశేష కృషి చేశారని ప్రశంసించారు. నా కన్న బిడ్డ ఆస్ట్రేలియాలో చదువుకోడానికి వెళ్తాను అంటే ఒక బ్యాంకులో లోన్ ప్రయత్నించగా ఆ బ్యాంక్ లోన్ ఇవ్వలేదని.. నా బిడ్డకు కేడీసీసీ కోపరేటివ్ బ్యాంకు లోన్ ఇవ్వడం ద్వారానే ఆస్ట్రేలియాలో ఉన్నత చదువులు చదివించగలిగానని పుట్ట మధూకర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లాలనుకునే విద్యార్థులకు సహకార బ్యాంక్ ఒక వరం లాంటిదని కొనియాడారు. సహకార సంఘం సేవలు అద్భుతమని పుట్ట మధూకర్ అన్నారు. అనంతరం భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేశ్ మాట్లాడుతూ.. గత పాలకులు అనుసరించిన అస్తవ్యస్త విధానలతో సహకార సంఘాల అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. లావని పట్టాలకు కూడా, ఇతర డాక్యుమెంట్ల ను జత చేసి సహకార సంఘం రుణాలు మంజూరు చేయాలని జక్కు శ్రీహర్షిణి సహకారం సొసైటీకి విజ్ఞప్తి చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు సహకార బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తే మరి కొంత మందికి సహకారం అందించిన వారవుతారని పేర్కొన్నారు. విదేశాల్లో చదువుకోవాలనుకొనే గ్రామీణ నిరుపేద విద్యార్థులకు సొసైటీ ఓవర్సీస్ స్కాలర్ షిప్‌లు ఇస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేశ్, ఎంపీపీ మల్హర్ రావు, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గోన శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాష్ రావు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, కో ఆప్షన్ అయుబ్ ఖాన్, పిఏసిఎస్ డైరెక్టర్లు, కేడీసీసీ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ అనుమతులు లేకుండా

## అక్రమంగా నడుపుతున్న అక్షర పాఠశాలపై డిఇఓకు ఫిర్యాదు

**హసన్‌పర్తి, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండల కేంద్రం లోని ఎర్రగట్టు గుట్ట దగ్గర కిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదురుగా అక్రమంగా నడుపుతున్న అక్షర పాఠశాల పై జిల్లా విద్యాధికారికి విద్యార్థి నాయకులు ఫిర్యాదు చేశారు. పాఠశాలకు పూర్తిగా ప్రభుత్వ అనుమతులు రాకముందే నడుపుతున్న ప్రైవేట్ కార్పొరేట్ అక్షర పాఠశాలను మూసివేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ఆధ్వర్యంలో డిఈఓ అబ్దుల్ హై కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మంద శ్రీకాంత్ మాట్లాడుతూ అక్షర అనే ప్రైవేట్ పాఠశాలకు పూర్తిగా ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు రాకముందుకే విద్యార్థులను చేర్చుకొని అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని డీఈఓ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పాఠశాల భవనం పూర్తిగా నియమ నిబంధనల ప్రకారం లేదన్నారు.




విద్యార్థులకు గ్రౌండ్ ఆట స్థలము లేకుండా విద్యార్థులకు సరైన తరగతి గదులు ఏర్పాటు చేయకుండా అపార్ట్మెంట్లో నిర్వహిస్తున్నారని, భవిష్యత్తులో ప్రమాదాలు జరిగితే ఫైర్ సేఫ్టీ లేకుండా ఉన్నదని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇచ్చే పాఠ్యపుస్తకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల పేరు మీద అమ్ముతూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు సరైన ఫ్యాకల్టీ లేకుండా యజమాన్యం పాఠశాల నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం పాఠశాలనున యజమాన్యం నిర్వహించట్లేదని గతంలో మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని వారు ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారి స్పందించి ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించకుండా నడుపుతున్న అక్షర పాఠశాల పై చర్యలు తీసుకోని వెంటనే మూసివేయాలని విద్యార్థి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు విద్యార్థి సంఘాలతో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపచేస్తాం : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి





**పరకాల, సెప్టెంబర్ 13, మనం ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం అర్హులందరికీ అందేలా చూస్తామని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల, నడికూడ, పరకాల మున్సిపాలిటీ, ఆత్మకూరు, దామెర మండలాల అధికారులతో, ప్రజాప్రతినిధులతో వారు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గ్రామాలలో గృహలక్ష్మి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని కుటుంబం ఉండకూడదని కేసీఆర్ సంకల్పమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం అమలు చేస్తామని అన్నారు. గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని ప్రతిపక్షాలు చేసే తప్పుడు ప్రచారాలు విని ప్రజలెవరు ఆందోళన పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘన్పూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం

### -కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చేపూరి చిరంజీవి



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని స్టేషన్ ఘన్పూర్ లో శాసనసభకు తప్పకుండ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి అసెంబ్లీలో అడుగుపెడతారని అందుకు ప్రజలు ఓట్లు వేయడానికి సంసిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చేపూరి చిరంజీవి అన్నారు. వరంగల్ పార్లమెంటు సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వెళుతున్న సందర్భంగా స్టేషన్ ఘన్పూర్ బస్టాండ్ లో ఆయనకు జెండాలతో ఘన స్వాగతం పలికేందుకు చిరంజీవి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తరలివచ్చారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ పోకడకు వ్యతిరేకంగా ఈరోజు రాష్ట్ర ప్రజలు ఉన్నారని ముఖ్యంగా కుటుంబ పాలనను అంతమొందించేందుకు రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి గెలుపు కోసం కృషి చేస్తున్నాడని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో కూడా తప్పకుండా కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని చిరంజీవి అన్నారు. స్టేషన్ ఘన్పూర్ లో ఇప్పటికే ఇద్దరి మధ్య పోటీ తీవ్రంగా ఉందని కడియం శ్రీహరికి టికెట్ ఇచ్చిన తర్వాత కూడా రాజయ్య తుది వరకు నాకే వస్తుందని ఆశతో సమావేశాలు నిర్వహిస్తున్నారని టికెట్ ఎవరికీ ఇచ్చినా కాంగ్రెస్ గెలుపు ఖాయం అంటూ ఆయన అన్నారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయండి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఈ నెల 17 న తుక్కుగూడ లో జరుగబోయే కాంగ్రెస్ పార్టీ విజయ భేరి మహా సభ సన్నాహక సమావేశం బుధవారం సిద్దిపేట్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసిసి సెక్రటరీ క్రిస్టోఫర్ తిలక్, డిసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డీ నియోజక వర్గంలోనీ ఏడు మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు తుక్కుగూడలో జరగబోయే సభను మండలాల వారీగా జన సమీకరణ చేపట్టి విజయభేరిని సక్సెస్ చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించుకున్నారు.



**వర్ధన్నపేట డివిజన్ ఏసీపీ గా బాధ్యతలు తీసుకున్న డి. రఘుచందర్ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు.**

## బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి కుటుంబ పాలనపై కొనసాగుతున్న బీజేపీ పోరాటం



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** తెలంగాణ ఉద్యమంలో భాగంగా 'మన ఉద్యోగాలు మనకే' అని హామీలిచ్చి వాటిని నిజం చేయడంలో విఫలమైన అసమర్ధ కేసీఆర్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా హైదరాబాద్ లోని ఇందిరా పార్క్,ధర్నా చౌక్ లో బీజేపీ తెలంగాణ 24 గంటల ఉపవాస దీక్షలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులతో కలసి దీక్షలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి(జేఎస్ఆర్).

## నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి భారీ ఎత్తున తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** హుస్నాబాద్ లో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ భీమదేవరపల్లి మండల పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటీసి లు నాయకులు, విద్యార్థి, యువజన, మహిళా విభాగం రైతుసమన్వయ సమితి అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున భీమదేవరపల్లి మండలం నుండి తరలి వెళ్లి సభను విజయవంతం చేయడం పట్ల జెడ్పిటిసి వంగ రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇచ్చిన మాటకు నిలబడి

# వర్గీకరణకు బిల్లును ప్రవేశపెట్టాలి



**లింగాల ఘనపురం, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** ఈనెల 18 నుండి 22 వరకు కొనసాగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నెల్లుట్ల అధ్యక్షులు నల్ల ఉపేందర్ అధ్యక్షతన 2 వ రోజు మహాదీక్షను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింగ రవి మాట్లాడుతూ 77 ఏండ్ల స్వతంత్ర భారతంలో ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ విధానం వలన దశాబ్దాల తరబడి ఏకపక్షంగా దోపిడీకి గురవుతున్నాయని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల కోటాలో ఎవరి వాటా వారికి న్యాయబద్ధంగా అందాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలని, వెంటనే కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండ సత్వరమే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఈ దీక్షలో ఎంఎస్పి, ఎంఆర్పీస్ సీనియర్ నాయకులు ప్యాట ముత్తయ్య, కుంటి భీమయ్య, విహెచ్‌పి గౌరవ అధ్యక్షులు కుంటి వెంకటయ్య, నాయకులు నల్ల సత్యం, నర్సింగ శ్రీను, దాసరి ఎల్లయ్య, నల్ల పరశురాములు, మేడ తిరుమలయ్య, రాగల్ల రామయ్య, వేముల ముత్తయ్య, బోట్ల సుధాకర్, బోట్ల నర్సింగరావు, నాగరాజు, పరశురామ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే శిక్షణా తరగతులను ప్రారంభించిన రాజనాల శ్రీహరి








**హసన్‌పర్తి, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండలం, ముచ్చర్ల గ్రామం లోని మిలీనియం హై స్కూల్ లో కిక్ పంచ్, షోటకన్ కరాటే తరగతులను మిలీనియం పాఠశాలలో డబ్ల్యూఎఫ్ఎస్‌కెఓ ప్రెసిడెంట్ వి చంద్రశేఖర్, మాజీ స్పోర్ట్స్ డైరెక్టర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి ముఖ్య అతిథిగా విచ్చేసి కరాటే శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజనాల శ్రీహరి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కరాటే గురించి పిల్లల ఆత్మరక్షణకు ఒక్క ముఖ్య ఆయుధంగా ఉపయోగపడుతుందని, విద్యార్థుల్లో మంచి క్రమశిక్షణను పెంపొందిస్తుందని, కరాటే తరగతులను ప్రోత్సహిస్తున్న పాఠశాల డైరెక్టర్ ను కొనియాడారు. దీనిని అందరూ ఉపయోగించుకోవాలని సభా పూర్వకంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మిలీనియం పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ మైఖేల్, హాస్టల్ ఇంచార్జి ఫాదర్ యాఖూబ్, వైస్ ప్రిన్సిపల్ ఆర్ శ్రీనివాస్, శిక్షణ ఇస్తున్న ఎండి యాఖూబ్ పాషా, చంద్రశేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# చోరీసొత్తు, గంజాయితో పట్టుబడిన ఘజియాబాద్ దొంగల ముఠా అరెస్టు







**మొదటి పేజీ తరువాయి...** బంగారు, వెండి అభరణాలతో పాటు నగదు చోరీలు జరిగాయి. ఈ చోరీలపై అప్రమత్తమైన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు ఈ చోరీలకు పాల్పడిన దొంగలను పట్టుకునేందుకుగాను డిసిపి క్రైమ్స్ దాసరి మురళీధర్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయబడ్డాయి. ఈ చోరీలపై దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందాలు వరంగల్‌లో వరుస చోరీలు జరిగిన ముందు రోజున అదిలాబాద్, మరుసటి రోజు బెంగూళూర్ లో ఇదే తరహా చోరీలు జరిగినట్లుగా గుర్తించారు. దీనితో వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఆదిలాబాద్, బెంగుళూర్ లో చోరీలు జరిగిన ప్రాంతాల్లో చోరీలకు పాల్పడిన నిందితుల కదలికలకు సంబందించి సిసి దృష్యాలతో పాటు నిందితులు వినియోగించిన కారును ఫోటోలను సేకరించారు వరంగల్ కమిషనరేట్ పోలీసులు. ఇదే తరహాలో చోరీలు ఏపి రాష్ట్రాల్లో జరిగినవో విచారించిన పోలీసులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా కేంద్రం ఇదే తరహాలో గత మే నెలలో చోరీలు జరగగా ఈ చోరీలకు పాల్పడిన నిందితులను కర్నూలు పోలీసులు అరెస్టు చేసి జైలు పంపినట్లు పోలీసుల విచారణలో నిర్ధారణ కావడంతో నిందితులను అరెస్టు చేసిన కర్నూలు నాల్గవ పట్టణ ఇన్స్పెక్టర్ శంకరయ్య తోపాటు స్టేషన్ సిబ్బంది సహకారాన్ని తీసుకోవడంతో పాటు వారిని సైతం ప్రత్యేక దర్యాప్తు బృందంలో నియమించడం జరిగింది. దర్యాప్తును వేగం పెంచిన వరంగల్ కమిషనరేట్ పోలీసులు వివిధ రాష్ట్రాలోని టోల్ ప్లాజాలు, సిసి కెమెరాల దృశ్యాల అధారంగా పోలీసులు తమ వద్ద అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితులను పట్టుకోనేందుకు వేట కోనసాగించారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ జంక్షన్ వద్ద వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న వెర్నా కారును ఆపి తనీఖీ చేసే క్రమంలో కారులోని అనుమానితులు తప్పించుకోనేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ చెపట్టారు. ఈ విచారణలో పోలీసులు అరెస్టు చేసిన నిందితులు నలుగురు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, ఘజియాబాద్, మీరట్ జిల్లాలకు చెందినవారు. వీరందరు చెడు వ్యసనాలకు అలవాటు పడి, వీరి జల్సాలకు అవసరమైన డబ్బును సులభంగా సంపాదించాలనే అలోచనతో నిందితులు ఒక ముఠాగా ఏర్పడి ఆపార్ట్‌మెంట్లల్లో తాళం వేసివున్న ఇండ్లను లక్ష్యంగా చేసుకోని చోరీలు చేసి పలుమార్లు పోలీసులకు సైతం చిక్కి జైలు జీవితం గడిపారు. జైలు నుండి విడుదలైన ఈ ముఠా సభ్యులు మరో చోరీలకు సిద్ధపడ్డారు. ఇందులో ఈ ముఠా ఈ సంవత్సరం మే మాసంలో ఆంధ్రప్రదేశ్ కర్నూల్ జిల్లాలో పలు చోరీలకు పాల్పడిన సంఘటనలో ఈ ముఠాను కర్నూలు పోలీసులు జూన్ మాసంలో అరెస్టు చేసి జైలుకు తరలించారు. జైలు నుండి విడుదలైన నిందితుల్లో ఎలాంటి మార్పులు రాకపోగా మరోమారు ఈ ముఠా సభ్యులు చోరీలు చేసేందుకు సిద్ధపడ్డారు. ఇందుకోసం వీరు చోరీ అనంతరం సంఘటన స్థలం నుండి సులభంగా తప్పించుకోనేందుకుగాను ఒక కారును కొనుగోలు చేసారు. ఈ నెల మూడవ తేదీన ఈ ముఠా సభ్యులు కారులో ఢిల్లీ నుండి బయలుదేరి 4 వ తేదిన ఆదిలాబాద్ జిల్లా పట్టణ కేంద్రంలో రెండు అపార్ట్‌మెంట్లల్లో తాళం వేసివున్న ఇండ్లల్ల తాళాలు పగులగొట్టి బంగారు, వెండి అభరణాలతో పాటు డబ్బు చోరీ చేశారు. అక్కడితో అగకుండా ఈ అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులు కారులో ఈ నెల ఐదవ తారీఖున వరంగల్ నగరానికి చేరుకోని మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు, హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు, సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు చోరీలకు పాల్పడ్డారు. నిందితులు చోరీకి పాల్పడే క్రమంలో మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని వద్దిరాజు అపార్ట్‌మెంట్ లోనికి వెళ్ళుతున్న క్రమంలో నిందితులను అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ అడ్డగించి ప్రశ్నించడంతో నిందితులు వాచ్‌మెన్ ను పిస్తోల్ తో బెదిరింపులకు పాల్పడ్డారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోరీలకు పాల్పడిన అనంతరం ఈ ముఠా సభ్యులు కారులో బెంగుళూరు పట్టణంలో నాలుగు చోరీలకు పాల్పడి మరోమారు హైదరాబాద్ చేరుకున్న నిందితులు రహస్యంగా చోరీ చేసిన డబ్బుతో జల్సాలు చేసారు. అక్కడితో అగకుండా ఈ ముఠా తమ వద్ద వున్న డబ్బుతో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి ఢిల్లీ లో ఎక్కువ ధరకు విక్రయించడం మరింత పెద్ద మొత్తంలో డబ్బును సంపాదించాలనే అలోచనతో ఈ ముఠా సభ్యులు ములుగు ప్రాంతంలో 104 కిలోల గంజాయిని కొనుగోలు చేశారు. నిందితులు చోరీ చేసిన బంగారు అభరణాలు, గంజాయితో తిరిగి ఢిల్లీకి వెళ్ళే క్రమంలో సుబేదారి పోలీసులకు చిక్కారు. ఈ ఘజియాబాద్ అంతర్ రాష్ట్ర ముఠా ఇప్పటి వరకు మొత్తం 16 చోరీలకు పాల్పడనగా రెండు తెలుగు రాష్ట్రాల్లో పదిచోరీలకు పాల్పడగా, గతంలోను ఈ ముఠా 30 చోరీలకు పాల్పడ్డారు.

ఈ అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకోవడం చాకచక్యంతో పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్, క్రైమ్స్ ఎసిపి మల్లయ్య, మట్టెవాడ, మహిళ పోలీస్ స్టేషన్ -1, సిసిఎస్, హనుమకొండ, సుబేదారి ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, సూర్యప్రసాద్, శంకర్ నాయక్, కరుణాకర్, షూకూర్, కర్నూల్ జిల్లా నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకరయ్య, ఏఏఓ సల్మాన్ పాషా, ఎస్ఐ లు విఠల్, కిషోర్, అనిల్, సంపత్ కుమార్, రాజేందర్, బాబురావు, యాదగిరి, ఏఎస్ఐ తిరుపతి, గోపాల రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, రవి, మున్నా, రోషన్, ఆలీ, కర్నూలు జిల్లా కానిస్టేబుల్లు నాగరాజు, శ్రీనివాసులు, వరంగల్ కమిషనరేట్ కానిస్టేబుళ్ళు ఆలీ, మధు, వంశీ, విశ్వేశ్వర్, శివ, గౌస్ పాషా, కర్నూల్ జిల్లా నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకరయ్య, సదానందం లను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

## బిఆర్ఎస్ కార్యకర్తగా కేసిఆర్ తొత్తుగా

# వ్యవహరిస్తున్న కేయు వైస్ చాన్స్‌లర్





**మొదటి పేజీ తరువాయి....** విద్యార్థులు చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. తెలంగాణా ఉద్యమంలో కీలక పాత్ర వహించిన విద్యార్థులపై దాడులకు పాల్పడడం దురదృష్టకరం తెలంగాణా కోసం మలి దశ ఉద్యమంలో ఎన్నో ఉద్యమాలు చేసి పోరాడిన విద్యార్థి సంఘాల నాయకులను అణిచివేసే ధోరణి మానుకోవాలి. ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రము కోసం ఉద్యమం ప్రారంభించింది కాకతీయ యూనివర్సిటీ నుండే. ఇప్పుడు ఇదే కాకతీయ యూనివర్సిటీ నుండి నీ దురహంకార, నియంత పాలన నుండి విముక్తి కల్గించడానికి విద్యార్థులు పోరాటానికి సన్నద్ధం అయితారు గుర్తుంచుకో. యూనివర్సిటీలో జరుగుతున్నా అక్రమాలను, లోపాలను ప్రశ్నించిన విద్యార్థులపై పోలీసులు భౌతిక దాడులు, థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఇబ్బంది పెట్టారు. కేసును టాస్క్ ఫోర్సు పోలీసులకు అప్పచెప్పి విద్యార్థులను చిత్రహింసలకు గురిచేసారు. కొంతమంది పోలీసులు రాజకీయ నాయకుల కనుసన్నులో పనిచేస్తూ అతిగా ప్రవర్తిస్తున్నారు. కేయు వైస్ చాన్స్ లర్ బిఆర్ఎస్ కార్యకర్తగా మారి కేసిఆర్ తొత్తుగా వ్యవహరిస్తున్నాడు పాటాలు చెప్పి విద్యార్థులకు భవిష్యత్ ను నిర్మించాల్సిన అధ్యాపకులు, ప్రొఫెసర్లు తమ తాత్కాలిక లబ్ధి కోసం రాజకీయ నాయకుల మూతులు నాకడం చాల సిగ్గుచేటు.

హన్మకొండ ఏకశిలా పార్క్ వద్ద తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల రిలే దీక్షకు సంఘీభావం....

రాజీవ్ గాంధీ విద్య మిషన్ సర్వ శిక్ష అభియాన్ లో కాంగ్రెస్ పార్టీ హయంలోనే మీకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది.

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి మిమ్ములను నియమించడం జరిగింది. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీమ్ కోర్ట్ ఆర్డర్ కూడా ఇవ్వడం జరిగింది.

ఇంతవరకు మీ ఉద్యోగాలు పర్మనెంట్ కాలేదు. రైట్ తో ఎడ్యుకేషన్ యాక్ట్ తీసుకు వచ్చింది కాంగేస్స్ పార్టీ దాన్ని తుంగలో తొక్కింది. విద్యనూ ప్రివేటికరణ చేసి వ్యాపారం చేసిన కేసిఆర్. సమగ్ర శిక్ష ఉద్యోగులను ఉద్యోగ భద్రత కల్పించి, మినిమం టైం స్కేల్ అమలు చేస్తాం. హెల్త్ ఇన్స్యూరెన్స్ మరియు ఎక్స్ గ్రేషియా కల్పిస్తాం, విద్యా శాఖా నియమాకలో వెయిటేజ్ కల్పిస్తాం మీ సమస్యకు పరిష్కారం కావాలంటే కేసిఆర్ ను గద్దె దించాల్సిన అవసరం ఉంది, కేసిఆర్ ఉద్యోగం ఊడ గోట్టాల్సిందే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మీ సమస్యలు పరిష్కరిస్తాం.

ఎంఆర్పిఎస్, ఎంఎస్పి హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణ బిల్లుకు చట్ట భద్రత కల్పించాలంటూ చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి....

కేంద్ర ప్రభుత్వం, బిజెపి పార్టీ ఎస్సి వర్గీకరణ బిల్లుకు చట్ట భద్రత కల్పించాలంటూ హన్మకొండ ఏకశిలా పార్క్ వద్ద రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఎంఆర్పిఎస్, ఎంఎస్పి హన్మకొండ జిల్లా కమిటీ నాయకులు టిపిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి వారికి సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుందని, మీ పోరాటంలో మేము భాగస్వాములు అవుతామని రేవంత్ రెడ్డి అన్నారు.

విష్ణుప్రియ గార్డెన్స్ లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం...

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్షా సమావేశం బుధవారం విష్ణుప్రియ గార్డెన్స్ లో నిర్వహించారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షా సమావేశానికి టిపిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వి, మాజీ మంత్రి వర్యులు పార్లమెంట్ ఇంచార్జి సంభాని చంద్ర శేఖర్, టిపిసిసి ఉపాధ్యక్షురాలు బంద్రు శోభా రాణి హాజరైనారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒకరు సైనికుల్ల పని చేయాలని, మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల హామీలను విస్మరించిన కేసిఆర్ ను గద్దె దించే సమయం ఆసన్నమయింది. ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పార్టీలు ప్రజలను మభ్య పెట్టి హామీలు గుప్పిస్తున్నారు. అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కుతారు తెలంగాణా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. అలాంటి కాంగ్రెస్ పార్టీకి మనం పూర్వ వైభవం తీవాలంటే ఈసారి మనం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలి. బెజెపి బిఆర్ఎస్ ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీ అంటే ఎందుకు భయపడుతున్నాయి. తప్పు చేస్తేనే కదా వారు భయపడి, ఎక్కడ మమ్ములను నిలదీస్తారానో మమ్ములను ముందస్తు అరెస్ట్ లు చేస్తున్నారు.

ప్రజలు మిమ్ములను క్షమించరు, తొమ్మిది న్నర సంవత్సరాలు కాలాయాపన చేసినారు, బెజెపి బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు మేము కొట్టినట్టు చేస్తాం నువ్వు ఏడ్చినట్టు చేయి అని బెజెపి బిఆర్ఎస్ కలిసి కట్టుగా ఈ దుర్మార్గానికి ఎండగట్టినాయి. టా రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామంటూ బిజెపి ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారు. మోడీ పాలనలో దేశంలో తీవ్ర స్థాయిలో చేరిన నిరుద్యోగ రేటు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణాలో అభివృద్ధి అంత ఒక కేసిఆర్ కుటుంబానికే పరిమితమైంది. నీళ్ళు, నిధులు, నియమాకాలంటూ అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించింది. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారు.



మ్యానిఫెస్టోలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ఆర్భాటాలు, అబద్దాలు మాయమాటలతో పరిపాలన కొనసాగితున్నారు. తెలంగాణా వస్తే ప్రజల బతుకులు మారుతాయని, బాధలు పోతాయని నమ్మిన ప్రజలకు కేసిఆర్ చెంది ఏమి లేదు. పోరాడి సాధించుకున్న తెలంగాణాలో పేద ప్రజలకు ఒరిగింది ఏమి లేదు నిరుద్యోగుల చావులు, రైతుల ఆత్మ హత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్ప. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎంఎల్సి కొండా మురళీధర్ రావు, టిపిసిసి ప్రచార కమిటీ కో కన్వీనర్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, టిపిసిసి ఉపాధ్యక్షులు వేం నరేందర్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి కూచన రవళి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మహబూబబాద్ జిల్లా అద్యక్షులు ఆయిత ప్రకాష్ రెడ్డి, జనగాం జిల్లా అద్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దొమ్మాటి సాంబయ్య, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ రియాజ్, నియోజకవర్గ బాధ్యులు అనుబంధ సంఘాల అద్యక్షులు, కార్పొరేటర్లు, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, మండల/బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు, డివిజన్ అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

---

### నందనాయక్ తండాలో

## పర్యటించిన మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి





**గీసుగొండ, సెప్టెంబర్ 13, మనం న్యూస్ :** గీసుగొండ మండలం నందనాయక్ తండాలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా రూ 2 కోట్లతో నూతనంగా నిర్మించబోయే బంజార భవనం, రూ 2 కోట్ల 40 లక్షలతో నందనాయక్ తండ నుండి రంగాపురం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.